TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక


# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 92 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, మార్చి 03, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఓడిపోయేందుకు జగన్ సిద్ధం



రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతమొం దించేందుకు మనమంతా ఒక్కటి కావాల్సి ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రప్రయోజనాల కోసమే జనసేనతో కలసి పొత్తులు పెట్టుకున్నామని, దీనిని కూడా వైసిపి జీర్ణించుకోవడం లేదన్నరు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ఎపిని జగన్ దోచుకున్నారని మండిపడ్డారు. నెల్లూరు జిల్లాలో వైకాపా కీలక నేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతి రెడ్డి తెదేపాలో చేరారు. తెదేపా అధినేత చంద్రబాబు సమక్షంలో వారిద్దరూ పసుపు కండువా కప్పకొన్నారు. ఇటీవల వైకాపాకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ప్రభా కర్‌రెడ్డితో పాటు నెల్లూరుకు చెందిన పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు తెదేపాలో చేరారు. నెల్లూరు పీవీఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారీగా తెదే పా-జనసేన కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అజాత శత్రువు. ఆయన.. ప్రజా సేవకు మారుపేరు. యుద్ధానికి సై అంటూ అంతా ముందు కొస్తున్నారు. వేమిరెడ్డి రాకతో సునాయాసంగా గెలవబో తున్నాం. ప్రజలకు సేవ చేసే ఏకైక ఉద్దేశంతోనే వేమిరెడ్డి పార్టీలోకి వచ్చారు. నెల్లూరు కార్పొరేషన్ మొత్తం ఖాళీ అయింది. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నా. రాజకీయాలకు గౌరవం తెచ్చే వ్యక్తులను పార్టీలోకి స్వాగతిస్తున్నా. ప్రశ్నించిన వారిని వేధించడమే సీఎం జగన్ పనిగా పెట్టుకున్నారు.

నెల్లూరు,మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :

- జనసేన-టీడీపీలతో వైసీపీ షేక్
- రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం
- రాష్ట్రప్రయోజనాల కోసమే జనసేనతో పొత్తు
- ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచేసారు
- ఎదిరించిన వారిని అడ్డంగా నరికేశారు
- 40 ఏళ్ల రాజకీయంలో ఇంత అరాచకం చూడలేదు
- టీడీపీలో చేరిన వేమిరెడ్డిం దంపతులు
- చేరిక సభలో టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శలు



## ప్రభుత్వ ఖర్చుతో అధికార పార్టీ ఎన్నికల ప్రచారం

- తెదేపా సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి

రాజమహేంద్రవరం, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :



సీఎం జగన్‌ను సాగనంపాలని ఏపీ ప్రజలంతా కోరుకుంటున్నారని తెదేపా సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దౌర్భాగ్యపు ప్రభుత్వాన్ని గద్దె దించి ఏపీని రక్షించాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. "దొంగ ఓట్లు చేర్చే కార్యక్రమాన్ని అంతా కలిసి అడ్డుకోవాలి. అధికార దుర్వినియోగానికి పాల్పడే అధికారులను బయటకు పంపాలి. ఎక్కువ కాలం ఒకేచోట ఉన్న అధికారులను వెంటనే బదిలీ చేయడమే కాకుండా అడ్డగోలుగా వ్యవహరిస్తోన్న వారిని ఎన్నికల విధుల నుంచి తొలగించాలి. ఎన్నికల ప్రక్రియలో వాలంటీర్లు పాల్గొనకుండా చూడాలి. ప్రభుత్వ ఖర్చుతో అధికార పార్టీ నేతలు ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారు" అని బుచ్చయ్య చౌదరి విమర్శించారు.

## అభివృద్ధి చెందుతున్న భారత్‌కు మోడీ గ్యారెంటీ

- మేనిఫెస్టో రూపకల్పన కోసం ప్రజాభిప్రాయం
- పోస్టర్‌ను ఆవిష్కరించిన కిషన్ రెడ్డి



7

## తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలు తగ్గించలేం

- టీటీడీ ఈవో ధర్మారెడ్డి వెల్లడి

తిరుమల, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :

తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను ఎట్టి పరిస్థితుల్లో తగ్గించేది లేదని టీటీడీ ఈవో ధర్మారెడ్డి అన్నారు. లడ్డూ బరువు, సైజు ఏ మాత్రం తగ్గలేదని, రేటు తగ్గించడానికి అవకాశం లేదని స్పష్టం చేశారు. తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో భక్తులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. శ్రీవారిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నామని, బ్రహ్మోత్సవాలు , వైకుంఠ ఏకాదశి తదితర పర్వదినాల్లో తప్ప, మిగిలిన సమయంలో భక్తులు కావాలసినన్ని లడ్డూలు పొందవచ్చని సూచించారు. యువకులైన శ్రీవారి సేవకులు క్యూ లైన్లు, శ్రీవారి ఆలయంలో భక్తులకు సేవలందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తిరుమలలో భక్తులు సేవలందించేందుకు ప్రస్తుతం ఉన్న 65 ఏండ్ల పరిమితిని 60 సంవత్సరాలకు కుదించాలని చేసిన సూచనను తిరస్కరిస్తూ 60 ఏళ్ల వారు సక్రమంగా సేవలందించగలరని తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో అడ్వాన్స్ బుకింగ్ ద్వారా దర్శనం, సేవా టికెట్లు పొందిన భక్తులకు వసతి అందుబాటులోకి వస్తుందని ఆయన చెప్పారు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన సప్తగిరి విశ్రాంతి గృహాలను ఆధునీకరిస్తామని చెప్పారు ఈవో ధర్మారెడ్డి.




## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

ఆదివారం । మార్చి । 03 । 2024

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation



# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

- 35,068 విద్యార్థులకు గాను 34,624 మంది హాజరు
- జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు.



**విజయవాడ, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలను అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ప్రశాంతంగా నిర్వహిస్తున్నామని, ద్వితీయ సంవత్సరం తొలిరోజు పరీక్షకు జిల్లాలో 99 కేంద్రాల ద్వారా 35,068 మంది విద్యార్థులకుగాను 34,624 మంది హాజరయ్యారని 444 మంది గైరుహాజరైనట్లు జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. జిల్లాలో శనివారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పరిశీలించారు. నగరంలోని లబ్బీపేట నందు గల ఫ్రిడ్జి కళాశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి 35,068 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 34,624 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 444 మంది గైరుహాజరైనట్లు ఆయన తెలిపారు. ఒకేషనల్ పరీక్షనలకు సంబంధించి 824 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 776 మంది హాజరయ్యారని 48 మంది గైరుహాజరయ్యారన్నారు. ద్వితీయ ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పరీక్షలను పారదర్శకంగా ప్రశాంత వాతావారణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు 35 సిట్టింగ్ స్క్వాడ్ పరీక్షలను పరిశీలిస్తున్నారన్నారు. ఇప్పటివరకు ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం గది లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరం విద్యుత్ సరఫరా, త్రాగు నీరు వంటి సౌకర్యాలను కల్పించామన్నారు. పరీక్ష హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం ఏపిఎస్ఆర్‌టిసి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు.

# ఇష్టమున్నా లేకపోయినా.. చచ్చేవరకు పవన్ తోనే ఉంటా

**హరిరామజోగయ్య కీలక వ్యాఖ్యలు**

**విజయవాడ, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

గత కొద్ది రోజులుగా జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు లేఖల మీద లేఖలు రాస్తున్న హరిరామజోగయ్య మరోసారి బాంబు పేల్చారు. ఈసారి పవన్‌కు రెండు పేజీల భారీ లేఖను రాసిన హరిరామజోగయ్య.. కొందరు కావాలనే ఇద్దరి మధ్య తగువులు పెడుతున్నారని ఆరోపించారు. జనసేన బాగుకోసం సూచనలిస్తుంటే, తట్టుకోలేని కొందరు నేతలు, తనను వైసీపీ కోవర్ట్ అంటారా? అని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని కోరుకోవడం తప్పా? అని జోగయ్య ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జనసేనకు మంచి ఆదరణ లభిస్తోందని. మరీ ముఖ్యంగా 40 స్థానాల్లో బలం ఉంటే 24 సీట్లే తీసుకోవడం ఏంటి? అని ఆయన ప్రశ్నించారు. దుర్బుద్ధితోనే తెలుగుదేశం పార్టీ తక్కువ సీట్లు ఇచ్చిందని కార్యకర్తలు అనుకుంటున్నారని హరిరామ జోగయ్య అన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన సహకారం లేకుండా తెలుగుదేశం పార్టీ ఒంటరిగా గెలవడం అసాధ్యమన్నారు. అందుకే, జనసేనతో చంద్రబాబు జతకట్టారన్నారు జోగయ్య. నిజమైన మిత్రులెవరో.. శత్రువులెవరో తెలుసుకోవాలని పవన్ కల్యాణ్‌కు హితవు పలికారు జోగయ్య. తాజాగా పవన్ కల్యాణ్‌కు రాసిన లేఖలో పలు ఆసక్తికర విషయాలను ప్రస్తావించారు హరిరామ జోగయ్య. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే, జనసేనను నిర్వీర్యం చేస్తారని జోగయ్య జోస్యం చెప్పారు. అధికారంలోకి వస్తే పవన్ స్థానం ఏంటని అడగడం తప్పా? అన్నారు. చంద్రబాబుకు మీరు దాసోహమైనట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఇష్టమున్నా లేకపోయినా చచ్చేవరకు పవన్ కల్యాణ్‌తోనే ఉంటానని జోగయ్య స్పష్టం చేశారు అంతేకాదు మిమ్మల్ని డిప్యూటీ సీఎం చేయాలన్నా టీడీపీ పొలిట్‌బ్యూరో అనుమతి కావాలని లోకేష్ అనడం ఎంతవరకు కరెక్ట్? అని ప్రశ్నించారు. టీడీపీ-జనసేన కూటమిలోకి బీజేపీ రాకుండా అడ్డుపడుతున్నదీ చంద్రబాబు కాదా? అని ఆయన ప్రశ్నించారు. వైసీపీని ఓడించాలంటే బీజేపీని కూడా కూటమిలో ఉండాలని జోగయ్య సూచించారు. అంతకుముందు హరిరామజోగయ్య ఇదే రకమైన లేఖను విడుదల చేశారు. పొత్తుల్లో భాగంగా జనసేనకు దక్కిన సీట్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. జనసేనకు కేవలం 24 సీట్లు ఇవ్వడం ఏంటని.. పార్టీ పరిస్థితి అంత దయనీయంగా ఉందా అని ప్రశ్నించారు. జనసేన శక్తిని పవన్ తక్కువగా అంచనా వేసుకుంటున్నారని కామెంట్ చేశారు. 24 సీట్ల కేటాయింపు జనసైనికులను సంతృప్తి పరచలేదని.. రాజ్యాధికారంలో వాళ్లు జనసేన వాటా కోరుకుంటున్నారని చెప్పారు. పొత్తు ధర్మం ప్రకారం సీట్ల కేటాయింపు జరగలేదని ఆరోపించారు. ఒకరు ఇవ్వడం.. మరొకరు దేహీ అని పుచ్చుకోవడం పొత్తు ధర్మం అనిపించుకోదని అన్నారు.

# ఓడిపోయేందుకు జగన్ సిద్ధం













- జనసేన-టీడీపీలతో వైసీపీ షేక్
- రాష్ట్రంలో అరాచక పాలనకు చరమగీతం
- రాష్ట్రప్రయోజనాల కోసమే జనసేనతో పొత్తు
- ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని దోచేసారు
- ఎదిరించిన వారిని అడ్డంగా నరికేశారు
- 40 ఏళ్ల రాజకీయంలో ఇంత అరాచకం చూడలేదు
- టీడీపీలో చేరిన వేమిరెడ్డిం దంపతులు
- చేరిక సభలో టీడీపీ అధినేత చంద్రబాబు విమర్శలు

**నెల్లూరు,మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతమొందించేందుకు మనమంతా ఒక్కటి కావాల్సి ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రప్రయోజనాల కోసమే జనసేనతో కలసి పొత్తులు పెట్టుకున్నామని, దీనిని కూడా వైసిపి జీర్ణించుకోవడం లేదన్నరు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చి ఎపిని జగన్ దోచుకున్నారని మండిపడ్డారు. నెల్లూరు జిల్లాలో వైకాపా కీలక నేత వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతి రెడ్డి తెదేపాలో చేరారు. తెదేపా అధినేత చంద్రబాబు సమక్షంలో వారిద్దరూ పసుపు కండువా కప్పుకొన్నారు. ఇటీవల వైకాపాకు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రెడ్డితో పాటు నెల్లూరుకు చెందిన పలువురు కార్పొరేటర్లు, సర్పంచులు తెదేపాలో చేరారు. నెల్లూరు పీవీఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భారీగా తెదేపా-జనసేన కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అజాత శత్రువు. ఆయన.. ప్రజా సేవకు మారుపేరు. యుద్ధానికి సై అంటూ అంతా ముందు కొస్తున్నారు. వేమిరెడ్డి రాకతో సునాయాసంగా గెలవబోతున్నాం. ప్రజలకు సేవ చేసే ఏకైక ఉద్దేశంతోనే వేమిరెడ్డి పార్టీలోకి వచ్చారు. నెల్లూరు కార్పొరేషన్ మొత్తం ఖాళీ అయింది. పార్టీలోకి వస్తున్న ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నా. రాజకీయాలకు గౌరవం తెచ్చే వ్యక్తులను పార్టీలోకి స్వాగతిస్తున్నా. ప్రశ్నించిన వారిని వేధించడమే సీఎం జగన్ పనిగా పెట్టుకున్నారు. మనమంతా బానిసలం.. ఆయన రారాజు.. అనుకుంటున్నారు. ఎవరైనా ఆయన్ను వ్యతిరేకించినా.. చేసింది తప్పని చెప్పినా.. ఇక వారి పని అయిపోయినట్లే. అలా ప్రశ్నించినందుకే సొంత పార్టీ నేతలకు సైతం వేధింపులు తప్పలేదు. సీఎం జగన్ అవలంబిస్తోన్న తీరును చూస్తే చాలా బాధేస్తోంది. వ్యక్తులు, ప్రజాస్వామ్యానికి గౌరవం ఇచ్చే పార్టీ తెదేపా. అహంకారంతో ఇష్టానుసారం రాష్ట్రాన్ని నాశనం చేసిన వ్యక్తిని ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చింది. ఆ బాధ్యత మన అందరిపైనా ఉంది. ఇది ఏ ఒక్కరి కోసమో కాదు. ఐదు కోట్ల ప్రజానీకం, భావితరాల భవిష్యత్తు కోసం జగన్‌ను గద్దె దించాలి. రాష్ట్రం, ప్రజలపై ఎలాంటి గౌరవం లేని వ్యక్తి సీఎంగా ఉండేందుకే ఏమాత్రం అర్హత లేదు. ఆయన విధానాలు నచ్చక వాళ్ల నేతలే పార్టీకి బైబై అంటున్నారు. కార్యకర్తలు తిరుగుబాటు చేసే పరిస్థితికి వచ్చారు. ఈ ముఖ్యమంత్రికి భంగపాటు తప్పదు. వెయ్యి శాతం చెబుతున్నా.. రాష్ట్రంలో రాబోయేది తెదేపా-జనసేన ప్రభుత్వమే' అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఇది ప్రారంభం మాత్రమే. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతోనే ఉద్ధృతమైన తిరుగుబాటు మొదలవుతుంది. వైకాపా నాయకులు రోడ్డుమీద తిరగాలంటే భయపడే పరిస్థితి వస్తుంది. ఇప్పటివరకు విశాఖను దోచేసిన వ్యక్తిని నెల్లూరుకు పంపిస్తున్నారు. అక్కడ మొత్తం ఊడ్చేశారు.. ఇప్పుడు నెల్లూరుకు వస్తే ఇక్కడా ఏమీ మిగలదు. తనకు ఎవరూ ఎదురు ఉండొద్దనే నియంతృత్వ ధోరణిలో జగన్ ముందుకెళ్తున్నారు. దోచుకున్న డబ్బుతో ఎక్కడ పడితే అక్కడ సిద్ధం.. సిద్ధం.. అని ప్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. మొదట్లో సిద్ధం అంటే అర్థం కాలేదు. ఆ తర్వాత ఆలోచిస్తే... ఓడిపోయేందుకే జగన్ 'సిద్ధం' అని అంటున్నట్లు అర్థమైందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్ విధానాలతో ప్రజల్లోనే కాదు, వైసీపీ కార్యకర్తల్లోనే తిరుగుబాటు మొదలైందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా అన్నారు. వెయ్యికి వెయ్యి శాతం టీడీపీ జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని.. ఎన్నికల కోడ్ వచ్చాక ఇంకా మార్పు వస్తుందని తెలిపారు. వైసీపీ రౌడీలని రోడ్లపై తరిమికొట్టే రోజులు వస్తున్నాయన్నారు. విశాఖపట్నాన్ని దోచేసిన వ్యక్తి విజయసాయిని నెల్లూరుకి పంపిస్తున్నారన్నారు. దోచుకున్న డబ్బుతో సిద్ధం అంటూ హోర్డింగులా? అంటూ మండిపడ్డారు. ఇన్నాళ్ల రాజకీయాల్లో ఎన్నడూ చూడలేదని.. దేనికి సిద్ధం... ఓడిపోవడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. 85 మంది జాబితా విడుదల చేసి కిందాపైనా పడుతున్నారు. ఒకాయనకి అధికారంలో ఉన్నప్పుడు బట్టలు కూడా నిలవలేదు.. తంతే నరసరావుపేటలో పోయిపడ్డాడు. బుల్లెట్ దిగిందా? లేదా? పల్నాడులో తంతే చెన్నైకి పోతాడు. ఎంపీలు, ఎమ్మెల్సీలు తమ పదవులకంటే రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమని వచ్చేస్తున్నారు. గంగాధర్ నెల్లూరులో డిప్యూటీ సీఎంని మార్చారు. మంగళగిరిలో ఇప్పటికి ముగ్గురుని మార్చారు. ఇలాంటి పరిస్థితులు చూశామా? జగన్ ఒక మోసగాడు. తప్పుడు లెక్కలతో మోసం చేస్తున్నాడు. సీఎం సభల నుంచి జనం పారిపోకుండా పోలీసుల కాపాలనా?. ఆయన హెలికాప్టర్ లో వస్తే కింద ట్రాఫిక్ ఆపేస్తారు. చెట్లు నరికేస్తారు. ఊరికో సైకోని తయారు చేశారు. మొన్ననే సోమిరెడ్డిపై ఒక సైకో గడ్డపారతో హత్యాయత్నానికి పాల్పడ్డాడు. టీడీపీ అధికారంలోకి వచ్చిన రెండు గంటల్లో రౌడీల ఆటకట్టిస్తాం. వివేకా హత్య కేసు అయిదేళ్లుగా ఎందుకు తేలడం లేదు?. నిన్ననే చెల్లెలు అడిగింది. సమాధానం చెప్పడానికి సిద్ధమా? గొడ్డలిపోటుని గుండెపోటని ఎందుకు చెప్పావ్?... నీకూ సంబంధం ఉంది కాబట్టే గుండెపోటని చెప్పావు. సొంత చెల్లెలు షర్మిలాకి ఆస్తిపాస్తులు ఇవ్వలేదు. ఎన్నికలకి ముందు గెలుపు కోసం వాడుకుని టిష్యూపేపర్‌లా తీసిపారేశాడు. నీ సొంత సోదరి, నీ తల్లి... నీ చె÷-లలెలు మీద నీచంగా సోషల్ మీడియాలో పోస్టింగులు పెడతారా? కనీసం ఖండించారా? ఇంత నీచమైన, దగాకోరు రాజకీయాలా? నేరస్థులు, నేర స్వభావం ఉండేవారు ఎంత నీచానికైనా దిగజారితే పరిస్థితులు ఇలాగే ఉంటాయి' టీడీపీ అధినేత వ్యాఖ్యలు చేశారు. మొన్న ఓ వ్యక్తి లారీ ఓనర్‌గా ఉండేవాడు క్లీనర్‌గా మారాడు. మరో వ్యక్తి అప్పులపాలై హోటల్ అమ్ముకుని, తోపుడు బండి పెట్టుకున్నాడు. రంగనాయకమ్మ ప్రశ్నించినందుకు తీవ్ర ఇబ్బందులు పెట్టారు. గుంటూరు వదిలిపెట్టి హైదరాబాదుకి వెళ్లి పొట్ట పోసుకుంటుంది. చాలా మందిని వీళ్లే చంపేశారు. ఒక్క పల్నాడులో 30 మందిని హతమార్చారు. మంచినీరు అడిగినందుకు ఓ మహిళని ట్రాక్టర్ తో తొక్కించి హతమార్చారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ని వేధించి చంపేశారు. ఈరోజు కులాలని రెచ్చగొడుతున్నారు. టీడీపీ - జనసేన పొత్తుపెట్టుకుంటే వైసీపీకి బాధొచ్చింది. రాష్ట్రం కోసం పొత్తుపెట్టుకుంటే తప్పేంటి?. ఎవరికీ ఇవ్వని గౌరవం పవన్ కళ్యాణ్‌కు, జనసేన శ్రేణులకు ఇస్తున్నాం. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి కలిగాచుకునే రకం వీళ్లు. ఒక్కఛాన్స్ అంటూ ముద్దులు పెట్టి, ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారు. ఏ ఒక్క వర్గమైనా ఆనందంగా ఉన్నారా? అన్ని రంగాలు, అన్ని కులాలు దెబ్బతిన్నారు. నెల్లూరు జిల్లా రాజకీయ చైతన్యం ఉండే జిల్లా. రెడ్లకి న్యాయం చేసి గౌరవంగా చూసి ఉంటే నలుగురు రెడ్లు టీడీపీకి వస్తారా? అని చంద్రబాబు ప్రశ్నలు కురిపించారు. నెల్లూరు జిల్లాలో గనులు దోచేశారని... ఇసుక, సిలికా వంటివి మొత్తం దోచుకున్నారని ఆరోపించారు. నలుగురు రెడ్లు పెద్దిరెడ్డి, సజ్జల, సుబ్బారెడ్డి, విజయసాయి తప్పించి మరెవరు బాగుపడలేదన్నారు. ఉమ్మడి నెల్లూరులో పదికి పది గెలిపించడానికి టీడీపీ, జనసేన కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. పాలూ నీళ్లులా కలిసి పోయారన్నారు. మాజీ మంత్రి నారాయణను ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారో చూస్తున్నామని.. గట్టిగా పోరాడుతున్నారని తెలిపారు. సర్వే రిపోర్టులు చూస్తే... వీపీఆర్‌కు మంచి ఫలితాలొచ్చాయన్నారు. 99 సీట్లు కేటాయించాక, తాడేపల్లి కొంపలో భయపడిపోయారన్నారు. తాడేపల్లి మొత్తం షేక్ అవుతోందని.. అభ్యర్థులని మార్చేస్తున్నారని.. ఏ ఒక్కరూ గెలిచే పరిస్థితులు లేవన్నారు. అధికారులు తప్పుడు పనులు చేస్తే, జగన్‌తో పాటే ఇబ్బందులు పడతారని చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

## 5న టిడిపి బిసి డిక్లరేషన్


**అమరావతి, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీల అభిప్రాయాలు..ఆలోచనలు తెలుసుకోవడం జరిగిందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో దారుణంగా దెబ్బతిన్న బీసీలను రాజకీయంగా.. సామాజికంగా.. ఆర్థికంగా.. విద్యాపరంగా తిరిగి ఉన్నత స్థానాల్లో నిలపాలన్నదే చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. బీసీల అభిప్రాయాలు.. చంద్రబాబు ఆలోచనల కలగలుపు టీడీపీ ప్రకటించబోయే బీసీ డిక్లరేషన్ అని చెప్పుకొచ్చారు. మార్చి 5న మంగళగిరి సమీపంలోని నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా జయహో బీసీ మహాసభ సాక్షిగా బీసీ డిక్లరేషన్‌ను చంద్రబాబు ప్రకటిస్తారని తెలిపారు. బీసీ డిక్లరేషన్ రూపకల్పనకు యనమల రామకృష్ణుడి నేతృత్వంలో టీడీపీ 15 మంది సభ్యుల కమిటీని నియమించిందన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంతో పాటు బీసీకులగణన నిర్వహణకు సంబంధించిన అంశాల్ని కూడా డిక్లరేషన్లో ప్రకటిస్తామన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । మార్చి । 03 । 2024
ఆంధ్రప్రదేశ్ న్యూస్
03

# విరుపాక్షి గెలుపు ప్రగతికి మలుపు





- ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి కి ఘన స్వాగతం

**ఆలూరు, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్) :**

ఈరోజు ఆలూరు నియోజకవర్గం హోలహర్వి మండలం కొక్కర్ చెడు, బేవిన్ హాల్, శ్రీధర్ హాల్, మల్లికార్జున పల్లి గ్రామలలో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి మాట్లాడుతూ... అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలతో గ్రామ సీమల రూపు రేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వ సొంతమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామ సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే తీసుకువచ్చామన్న ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా చెప్పని పనులను కూడా చేసి చూపించామన్నారు. గ్రామాలలో పలురకాల భూ సమస్యలు పరిష్కరించి, అర్హత గల వారికి ఆయా భూములపై సర్వ హక్కులు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని విరుపాక్షి తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి మీ ఇంటి బిడ్డగా భావించి నాకు మీ ఆశీస్సులు అందించాలని కోరిన ఆలూరు నియోజకవర్గ సమన్వయకర్త బుసినే విరుపాక్షి. రాబోయే 50 రోజులు చాలా కీలకమైనదని ప్రతి మండలంలో కూడా ప్రతి గ్రామ సచివాలయంలో కూడా మేం సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమానికి వేగవంతంగా పూర్తి చేసి రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోలహర్వి మండల కన్వీనర్ రామిరెడ్డి, కోకన్వీనర్ మల్లికార్జున, ఎంపీపీ, వైస్ ఎంపీపీ నాగేష్, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారుదులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా






- ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి
- నిరుద్యోగ యువతకు ఇది ఒక జీవితకాల అవకాశం...ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి
- 24 మల్టీ నేషనల్ కంపెనీలు
- 4వేల ఉద్యోగాలు
- వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగ విద్యార్థులు

**నంద్యాల, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలోని పీఎస్సీ అండ్ కేవీఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు 24 మల్టీ నేషనల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపుగా 4 ఉద్యోగ అవకాశాలు కల్పించడ జరుగుతున్నది. వేలాదిమంది నిరుద్యోగ యువత జాబ్ మేళాలో తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. నిరుద్యోగ యువత ఈ జీవితకాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత భవిష్యత్తును పొందాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 24 మల్టీ నేషనల్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధానంగా విద్య వైద్య రంగాలపై దృష్టి సారించి అనేక విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్, ఉన్నత విద్యాశాఖ ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్ మేళాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు తమ యొక్క జీవిత కాల అవకాశంగా భావిస్తూ ప్రతిభను కనబరిచి మంచి ఉద్యోగాలను సాధించాలని కోరారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే కరోనా మహమ్మారితో రెండు సంవత్సరాల ఎంతో విలువైన కాలం కోల్పోయామని, అయినను సీఎం జగన్మోహన్ రెడ్డి మొక్కవోని ధైర్యంతో మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి రాష్ట్ర పురోగతికి బాటలు వేశారని అన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన అనేక ప్రాజెక్టులకు తిరిగి జీవం పోసి ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. విద్య , వైద్య,పారిశ్రామిక రంగ అభివృద్ధి కొరకు అనేక సంస్కరణలు చేపట్టారని, తద్వారా పేరు గన్న మల్టీ నేషనల్ కంపెనీలు ఆంధ్ర రాష్ట్రం వైపు తమ పెట్టుబడులను పెట్టేందుకు సుముఖతను వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో నంద్యాల జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ జాబ్ మేళాలో నంద్యాల జిల్లా పరిదిలోని 9 ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అనేక ప్రాంతాల నుండి వేలాదిగా నిరుద్యోగ యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో....... గురువయ్య, మహబూబాబాష,, జేకేసీ కోఆర్డినేటర్ పార్వతి, ప్రతాప్రెడ్డి, డీఎస్ఓఓ ఏపీఎస్ఎస్ఓసి మెంటర్లు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# మేం సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**దేవనకొండ, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్) :**



దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు మేము సిద్ధం మాబూత్ సిద్ధం కార్యక్రమాన్ని వైస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా, ఆలూరు వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి విరుపాక్షి సోదరుడు బుసినే.వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేవనకొండ మండలంలోని ప్రతి గ్రామాలలో మండల ఎంపీపీ తో పాటు మండల నాయకులు పర్యటించి బూత్ కమిటీ సభ్యులను త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందని అలాగే ఆ కమిటీ ద్వారా ప్రజల్లోకి నేరుగా ప్రతి ఇంటికి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు గృహసారథులు తోపాటు బూత్ కమిటీ సభ్యులు కూడా ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేసుకోవాలని సూచించింది. ఆలూరు వైకాపా ఇన్చార్జ్ బుసినే విరుపాక్షి ని ఎమ్మెల్యేగా గెలిపించే దిశగా ముందడుగు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భర్త లుముబ్బ, మండల జేసీస్ కన్వీనర్ రాజారెడ్డి, ఎంపీటీసీ తపాలా శ్రీను, గుడిమిరాళ్ల తిరుమలేష్ నాయుడు, ప్రతాప్, వెలమకూర్ ధనుంజయ, చంద్రన్న, గుమ్మరాళ్ల స్వామి, సర్పంచ్ బాబు, వార్డ్ నెంబర్ వినోద్, సచివాలయ కన్వీనర్ రాజు, యూసుఫ్ భాష, రామాంజనేయులు, నల్లచలమేల మద్దిలేటి, ప్రకాష్, దేవనకొండ జనార్ధన్ నాయుడు, చిన్నారెడ్డి, మధు మరియు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరనాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి టిడిపి జనరల్ బాడీ మీటింగ్ మరియు శంఖారావం కిట్ల పంపిణీ



**నంద్యాల/ రుద్రవరం, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**

ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి మరియు నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిల ప్రియ ఆధ్వర్యంలో ఎన్నికల శంఖాన్ని పూరిస్తూ అందరిలో చైతన్యాన్ని నింపడానికి నిర్వహించిన నియోజకవర్గస్థాయి టిడిపి జనరల్ బాడీ మీటింగ్ మరియు శంఖారావం కిట్ల పంపిణీ ఆళ్లగడ్డ టిడిపి ఆఫీసు నందు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ యువ నాయకులు భార్గవ్ రామ్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికలలో ఎలా ముందుకు వెళ్లాలి ఎలా ఓటర్లకు చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను రాబోవు ఎన్నికల్లో ఓటర్లను ఎలా చైతన్యపరచాలో ఎలా తెలియజేయలో తెలిపారు. అలాగే క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు మరియు బూత్ కన్వీనర్ లు ప్రతి ఇంటికి వెళ్లి శంఖారావం కిట్లను ప్రతి ఇంటికి అందజేయాలని వారికి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టబోయే పథకాల గురించి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి క్లస్టర్ లు, యూనిటీ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలను లెక్క చేయని అధికారులు

- నంద్యాల జిల్లా వక్ఫ్ బోర్డ్ అధికారులు, శిరివెళ్ల మండల తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలి
- డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్ డిమాండ్



**శిరివెళ్ల, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):-**

గత నెల 26/02/2024 న శిరివెళ్ల వక్ఫ్ బోర్డ్ భూములలో అనధికారికంగా నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణాలను ఆపాలని నంద్యాల వక్ఫ్ బోర్డ్ అధికారులను, శిరివెళ్ల తహసిల్దార్ ను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారనీ డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల జిల్లా వక్ఫ్ బోర్డ్ అధికారులు, శిరివెళ్ల మండల తహశీల్దార్ అండదండలతో యధేచ్ఛగా వక్ఫ్ బోర్డ్ భూములలో శిరివెళ్ల రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ కట్టడాలు కడుతున్నారన్నారు. మాకు అధికారులు, రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి, మమ్మల్ని ఎవ్వరు ఏమి చేసుకోలేరు అంటూ విర్రవీగుతు యదేచ్ఛగా వక్ఫ్ బోర్డ్ భూముల్లో నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. శిరివెళ్ల వక్ఫ్ బోర్డ్ భూములలో అక్రమ నిర్మాణాలు ఆపకపోతే సోమవారం శిరివెళ్ల హైవే మీద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

# కానిస్టేబుల్ సురేంద్ర కేసులో రెండవ ముద్దాయి అరెస్ట్

**నంద్యాల క్రైమ్, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్) :**



నంద్యాల జిల్లా పోలీస్ సూపరిటెండెంట్ ఉత్తర్వుల మేరకు నంద్యాల టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 208/2022 యూఎస్/ 147,148,363, 302,120(బీ) 216 ఐపీసీ r/w 149 ఐపీసీ కేసులోని పరారీలో ఉన్న ముద్దాయి సాకే రాజ్ కుమార్ అలియాస్ రోజా కుంట పెద్ధ (వయసు 28) సంవత్సరాలు రోజాకుంట వీధి నంద్యాల పట్టణము నంద్యాల జిల్లా అతని స్వగ్రామం జగరాయిపేట సనపల్లి పోస్ట్ ఉప్పలకుత్తం మండలము అమలాపురం తాలూకా తూర్పుగోదావరి జిల్లా అను అతని పైన ఉన్న నాన్ బేలబుల్ వారంటీ మేరకు ఈ రోజు అనగా 02.03.2024 వ తేదీన ఉదయం 9 గంటలకు నంద్యాల పరిసర ప్రాంతంలో గల రాణి మహరాణి థియేటర్ దగ్గర గల కుందూ రివర్ బ్రిడ్జి వద్ద నంద్యాల టూ టౌన్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి తమ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకోవడమైనది... సదరు ముద్దాయి సాకే రాజ్ కుమార్ అలియాస్ రోజా కుంట పెద్ద 7.8.2022 తేదీన పోలీస్ కానిస్టేబుల్ సురేంద్రను హత్య చేసిన కేసులోని రెండవ ముద్దాయి ఇతర సుమారుగా 18 నెలలుగా పరారులో వున్నాడు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## మట్టి మాఫియా.. కుందూ నది గుట్టలను మాయం చేస్తున్న దళారులు



**నంద్యాల, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రివర్యులు నంద్యాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.ఎం.డి.ఫరూక్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని మట్టి మాఫియా నంద్యాల నుండి కర్నూలు వెళ్లే రహదారి పక్కన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించిన స్థలాల ప్రక్కన భారీ ఎత్తున అక్రమంగా మట్టి మాఫియా గుట్టలను మాయం చేస్తుంది. అక్రమంగా సాగుతున్న మట్టి తవ్వకాలను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఆఫీసర్లు నిర్లక్ష్యం అతి దారుణంగా ఉంది. అక్రమంగా సాగుతున్న తవ్వకాలు చూసి చూడనట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇండ్ల స్థలాల ప్రక్కన మట్టిని వదలని దళారులు నంద్యాల జిల్లాలో మట్టి మాఫియా అధికార పార్టీ నాయకుల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్రభుత్వానికి చెందిన కుందూ నది నంత దోపిడీ చేస్తూ లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నా వైనం మనకు కండ్లకు కట్టినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వ భూముల్లో భూ దందా భారీ ఎత్తున కొనసాగుతుంది. మట్టి అక్రమ దందా పెద్ద ఎత్తున రాత్రుల పూట ప్రోక్లైన్ ద్వారా మట్టిని తోడి ట్రాక్టర్ల ద్వారా యదేచ్ఛగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ ఇదే అదునుగా కోట్లకు పడగలెత్తుతున్న అధికార పార్టీకి చెందిన దళారులను ప్రభుత్వ అధికారులు వారిపై చర్యలు తీసుకోకపోవడం అంతర్యం ఏమిటని తెలుగుదేశం పార్టీ నాయకుడు రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసి రెడ్డి జిల్లా అధికారులను ప్రశ్నించారు. మట్టి తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగిస్తూ మట్టి మాఫియా ఎటువంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున టిప్పర్లు పెట్టి మట్టిని తోలుతుంటే రెవెన్యూ అధికారులు మాత్రం తమ దృష్టికి రాలేదన్నట్లు తీరును చూస్తుంటే ఇందులో ఏదో మతలబు ఉన్నట్లు తెలుస్తుంది. అధికార పార్టీ మట్టి దళారులపైన చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. అక్రమంగా మట్టిని తవ్విన ప్రాంతాన్ని కుందూ నదిని పరిశీలించిన వారిలో తెలుగు దేశం పార్టీ నాయకుడు యన్.ఎం.డి ఫిరోజ్, కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడు, తెలుగు దేశంపార్టీ ఒకటో వార్డు కౌన్సిలర్ పిచ్చుక నాగార్జున, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జూనియర్ న్యాయవాదులు, రామకృష్ణ యాదవ్, హేమేశ్ రెడ్డి మరియు టీ.టీ.ఆర్ అసోసియేట్ సభ్యులు పరిశీలించడం జరిగింది.

## డాక్టర్ మహ్మద్ హనీఫ్‌కి ఘన సన్మానం



**డోన్, మార్చ్ 02 (పీపుల్స్ మోటివేషన్):**

డోన్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మహమ్మద్ అనీఫ్ కి ఘన సన్మానం శనివారం రోజు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో డోన్ గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్డెంట్ మహమ్మద్ హానీఫ్ కి మరియు సీనియర్ గైకెనానిస్టు డాక్టర్ ఎం అనురాధ కి అధ్యక్షులు ఏఈ నాగరాజు ఆధ్వర్యంలో గవర్నమెంట్ డాక్టర్లకు సన్మానం చేయడం జరిగినది .ఈ సందర్భంగా నాగరాజు మహమ్మద్ రఫీలు మాట్లాడుతూ నంద్యాల జిల్లాకి ఆదర్శంగా డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులు సేవలు అందిస్తున్నారని వీరి సేవలను గుర్తించిన నంద్యాల జిల్లా కలెక్టర్ ఎస్పీ జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ వైద్యులుగా గుర్తించి వీరికి అవార్డు ప్రశంసా పత్రం అందజేయడం జరిగినది. ఆ సందర్భంలో పురస్కరించుకొని డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందిస్తున్న సూపర్డెంట్ ని గైకానిస్తూ డాక్టర్ ని శాలువాలతో సన్మానించి పూలమాలతో అలంకరింపజేసి చిత్రపటం లో అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు స్టాఫ్ నర్సులు నర్సులు స్టాప్ పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షులు ఏఈ నాగరాజు వినియోగదారుల సంఘం నాయకులు ఊటకొండ చిన్నమద్దయ్య శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎస్ నంద్యాల జిల్లా కార్యదర్శిగా లక్కు కార్తిక్



**నంద్యాల, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్) :**

ఈరోజు నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డలో ఆంధ్ర విద్యార్థి సంఘం ఏవీఎస్ జిల్లా కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు తురకా ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సమస్యల గురించి చర్చించడం జరిగింది. అలాగే ఆళ్లగడ్డ కు చెందిన డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్న లక్కు కార్తీక్ ను జిల్లా కార్యదర్శిగా ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్కు కార్తీక్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి నాకు జిల్లా బాధ్యతను ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు తురకా ప్రసాద్ కి అలాగే జిల్లా కమిటీ కి ధన్యవాదములు తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్నా విద్యారంగా సమస్యలపై నిరంతరం పోరడుతాను అని తెలపడం జరిగింది.

# ఎస్పీ మల్లికా గర్గ్‌ని కలిసిన వినుత కోటా






**తిరుపతి, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్) :**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పోలీసులు వైసీపీ పార్టీ వైపు ఏకపక్షంగా వ్యవహరిస్తున్న తీరు వివరించడం జరిగింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ నియోజకవర్గంలో ఉన్న క్రియాశీల కార్యకర్తలను బలవంతంగా పోలీస్ స్టేషన్ కి పిలిపించి రౌడీ షీటర్, బైండ్ ఓవర్ కేసులు నమోదు చేస్తున్న విషయాన్ని ఎస్పీ ని నిన్న మర్యాదపూర్వకంగా కలిసి వివరించారు. ఇది వరకే వైసీపీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి ప్రోద్భలంతో వినుత కోటా పై, భర్త కోటా చంద్రబాబు పై అక్రమంగా 15 కేసులు పెట్టడాన్ని ఎస్పీ కి వివరించారు. ప్రజల కోసం శాంతియుతంగా నిరసనలు చెయ్యడానికి నియోజకవర్గంలో పోలీసులు అనుమతులు ఇవ్వకుండా అధికార వైసీపీ పార్టీ కి కొమ్ముకాస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ కి వెళ్ళే ప్రజల పట్ల, ప్రతిపక్ష పార్టీ నాయకుల పట్ల పోలీస్ లు అమానుషంగా ప్రవర్తిస్తూ సభ్య సమాజం తలదించుకునేలా అసభ్య పదజాలంతో మాట్లాడుతున్నారని నూతన ఎస్పీ నాయకత్వంలో అయినా పోలీసులు నిష్పక్షపాతంగా ప్రజల కోసం పని చేయాలని, ప్రతిపక్ష పార్టీల పట్ల కూడా సమదృష్టితో వ్యవహరించాలని కోరారు. రాజ్యాంగ బద్దంగా , ప్రజాస్వామ్య పద్ధతిలో జనసేన పార్టీ తలపట్టే ర్యాలీ లకి, కార్యక్రమాలకి ఆటంకాలు లేకుండా అనుమతులు ఇవ్వాలని కోరడం జరిగింది. అన్ని విషయాలు క్షుణ్ణంగా విన్న ఎస్పీ మల్లికా గర్గ్ గతంలో జరిగిన సంఘటనలు తన దృష్టిలో లేవని, ఇక మీదట ఎస్పీ నాయకత్వం లో శాంతి భద్రతలు కపాడుతామని, ఎలాంటి ప్రలోభాలకు స్థానిక పోలీసులు లొంగకుండా న్యాయబద్దంగా వ్యవహరించేలా చర్యలు తీసుకుంటామని, ఎలాంటి సంఘటనలు ఎదురైనా నేరుగా తన దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట గణేష్, పేట చంద్ర శేఖర్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్ నాయకులు వాకాటి బాలాజీ, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, నగరం భాస్కర బాబు ,రాజేష్, సురేష్, హేమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిరాక్ పాఠశాలలో అట్టహాసంగా సైన్స్ కన్వెన్షన్





**కర్నూలు, మార్చి 02 (పీపుల్ మోటివేషన్) :**

స్థానిక కర్నూల్ పాతబస్తీ నగరంలోని సిరాక్ ఆంగ్ల ఉన్నత పాఠశాలలో సైన్స్ కన్వెన్షన్ ప్రోగ్రామును ప్రధానోపాధ్యాయురాలు వజిరా ఖతూన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా టీజీ నాగవేణి అసిస్టెంట్ ఇంజనీరింగ్ కర్ణాటక రాష్ట్రం ,డాక్టర్ నహిద్ అఖ్తర్ తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ పూర్వపు విద్యార్థులు, మధు కృష్ణ ఫార్మసీ, సిరాక్ పాఠశాల అధినేత జిఎం డి.ఇబ్రహీం హాజరై ఘనంగా ప్రారంభించారు. సీరాక్ పాఠశాల ప్రారంభం అయ్యి 30 సంవత్సరాల సుదీర్ఘంగా సజావుగా ఎలాంటి వడిదుడుకులు లేకుండా వందలాది కుటుంబాల ఉపాధ్యాయులకు చేయూతనిచ్చి అలాగే కొన్ని వేల మంది విద్యార్థులను ఉన్నతమైన స్థానంలో నిలబెట్టినారు. సిరాక్ పాఠశాలకు 30 సంవత్సరాలు నిండినాయి. అలాగే పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా పాఠశాలలో మేము చదివి ,మరి మా పాఠశాలకు మేము ముఖ్య అతిథులుగా రావడం మాకు ఎంతో అభినందనీయంగా ఉంది అని అన్నారు .మా పాఠశాల అధినేత జిఎండి ఇబ్రహీం మమ్మల్ని పిలిచి మీరు ముఖ్య అతిథులు అని చెప్పగానే మేము చాలా గర్వపడ్డాం ఎందుకనగా అదే పాఠశాలల చదివి అదే పాఠశాలలో మేము ముఖ్య అతిథులుగా రావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు .ఎంతో మంది కొన్ని వేల మంది విద్యార్థులను అత్యున్నతమైన పదవుల్లో ఉంచినటువంటి జిఎండి ఇబ్రహీం సార్ ఇలాంటి కొన్ని వందల కుటుంబాలకు ఆశ్రయం ఇచ్చి, కర్నూల్ నగరంలో దా బెస్ట్ స్కూల్ గా సిరాక్ పాఠశాల ఉంది అని తెలియజేశారు .మరి ముఖ్యంగా విద్యార్థులు 18 తరగతి గదుల్లో సామాన్య శాస్త్రం సాంఘిక శాస్త్రం గణితశాస్త్రం తెలుగు ఆర్ట్ క్రాఫ్ట్ సైన్స్ కన్వెన్షన్ మెడికల్ ల్యాబ్ లు ఎక్స్పరిమెంట్స్ 24 రోజుల్లో విద్యార్థులకు నేర్పించి తయారు చేసినటువంటి ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మొదటగా ప్రార్థనతో ప్రారంభించి తర్వాత వచ్చిన అతిథులందరికీ చిరు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. తర్వాత స్వాగతం సుస్వాగతం అంటూ చిన్నారులు నృత్యం చేశారు. తర్వాత 18 తరగతి గదులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది అక్కడ ఉన్నటువంటి ఎక్స్పరిమెంట్ చూసి ముఖ్య అతిధులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇలాంటివి ఎన్నో చేసి విద్యార్థులను ఉన్నతమైన పదవులలో ఆణిముత్యాలుగా ఉంచాలని తీర్చిదిద్దాలని ప్రతి ఒక్కరు తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శంషాద్ బేగం వ్యాయామ ఉపాధ్యాయులు కొండేపోగు చిన్న సుంకన్న ,సంగీతం మాస్టర్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు ఓబేదుల్లా, మజర్ హుస్సేన్, శ్రీనివాసులు, రియాజ్, సలాం, నవీన్, రెహమాన్, రామాంజనేయులు ,కనకదుర్గ, రమ్యశ్రీ ,శకునిషా, ఉమామహేశ్వరి, భాగ్యలక్ష్మి, రమాదేవి, అరుణ,శిరీష,తభసుం,సాబిర,,ప్రభావతి,రాజకుమారి,జమల్, ఖాదర్ బాషా,అనురాధ, సాజిద్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలు





**నంద్యాల, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలలో ఉత్తీర్ణులైనటువంటి క్రీడాకారులకు వివిధ కరాటే బెల్ట్ లను ప్రదానం చేశారు. జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బెల్ట్ ల ప్రదాన కార్యక్రమానికి జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం అధ్యక్షుడు, ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు బెల్టులను, యోగ్యతా పత్రాలను అందజేశారు. ఆరు బ్లాక్, ఒక ఆరెంజ్, 15 బ్లూ, 22 గ్రీన్,80 ఎల్లో బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ పిల్లలను చదువుతోపాటు క్రీడలలో, కళలలో ప్రోత్సహించవలసిన అవసరం ఉందని అప్పుడే విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం జరుగుతుందని అన్నారు. కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడ వలన బాలల్లో, యువతలో ఆత్మస్థైర్యం,శారీరక దారుఢ్యం,ఏకాగ్రత,క్రమశిక్షణ అలవడతాయని తద్వారా వారు చదువులో కూడా చక్కగా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నంద్యాల కార్యదర్శి సోమేశుల నాగరాజు, కరాటే మాస్టర్లు బాలకృష్ణ,లాల్ తరుణ్,ఉదయ సాయి కృష్ణ, తరుణ్,నాగేంద్ర,భరత్, నరేంద్ర, 150 మంది క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । మార్చి । 03 । 2024



# పేదలందరికీ ఇళ్ల హక్కు పత్రాలను పంపిణీ





- **ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

**డోన్, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**

కృష్ణగిరి, పత్తికొండ, ఆలూరు, దేవనకొండ, గిద్దలూరు నుంచి టీడీపీ సమావేశానికి వచ్చారు. టీడీపీ స్థానిక సమావేశం స్థానికేతరులతో నిండిపోయింది. ఇద్దరు ప్రత్యర్థులు గతంలో ఒక్కటై ఉంటే వందల ప్రాణాలు నిలబడేవి ఇంత మంది ప్రాణాలు కోల్పోయేలా చేసి ఒక్కటైన మీ కుట్రల కూటమిని ప్రజలు నమ్ముతారా? ప్రజలకు ఉపయోగపడే పనులు అభివృద్ధి కాదు..వాళ్లిద్దరూ ఒక్కటవడమే అభివృద్ధా? కూరగాయల మార్కెట్, ఆస్పత్రి, రహదారుల నిర్మాణం అభివృద్ధా అనడిగే ప్రతిపక్షాల వల్ల ప్రజలకేం ఉపయోగం? ఒకే వేదికపైకి వచ్చి ఒక్కటయ్యామని చెప్పటమా అభివృద్ధి? వందలాది ప్రాణాలు పోకుండా గతంలో ఒక్కటై ఉంటే డోన్ అంతో ఇంతో అభివృద్ధి చెందేది. డోన్ లో 5వేల మంది లబ్ధిదారులకి సంపూర్ణ హక్కు కల్పిస్తూ పత్రాల పంపిణీ రాష్ట్రమంతటా సెంటు స్థలం, డోన్ లో మాత్రం సెంటున్నర పట్టాలిచ్చాం ప్రత్యర్థులు ఒక్కటైనా ఇతర ప్రాంతాల నుంచి సభకు ప్రజలు రావడంలో మర్మేంటి. స్థానికులు నమ్మడం లేదనే కదా? ఇక్కడవాళ్లు విశ్వసించడం లేదనే కాదా..ప్రజల కోసం కలిసి పని చేయకుండా అమాయకుల ప్రాణాలు తీశారు.ఇప్పుడు కూడా ప్రజల కోసం ఒక్కటి కాలేదు..ఎన్నికల కోసమే కలిశారు.ఎలాగైనా కలిసి అధికారంలో రావాలనే ఎజెండా మినహా ప్రజలకోసం ఫలానా చేస్తామని చెప్పలేదే.రుణాల మాఫీ, ఉచిత సిలిండర్లు, ప్రయాణీకులకు రాయితీ అని చెప్పి టీడీపీ మోసం చేసింది.నవరత్నాల హామీ ఇచ్చి పక్కాగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది.వైఎస్ఆర్సీపీ ప్రజలకు మంచి చేస్తే అభివృద్ధి కాదు..మేమిద్దరం ఒకటయ్యాం అదే డోన్ టీడీపీ అభివృద్ధి.పేద ప్రజలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ విధానం అర్హులైన అందరికీ కుల,మత, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమం అందించాం. ప్లాట్లు కబ్జా, బ్లేడ్ బ్యాచ్, సెల్ ఫోన్ లు, బైక్ లు ఎత్తుకుపోయిన పాలన అందించిన మీరా అభివృద్ధి గురించి మాట్లాడేది? ఫ్యాను ఇంట్లో ఉండాలి, సైకిల్ బయటుండాలి, తాగేసిన టీ గ్లాస్ సింక్ లో ఉండాలి. ప్రభుత్వం వల్ల మంచి జరిగుంటేనే మాకు మళ్లీ ఓట్లేసి ఆశీర్వదించమన్న ముఖ్యమంత్రి సీఎం జగన్. ఈ కార్యక్రమంలో హాజరైన మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, ఏపీఐఐసీ డైరెక్టర్ బోరెడ్డి పుల్లారెడ్డి, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి, ప్యాపిలీ జెడ్పీటీసీ శ్రీరాములు, ఆర్డీవో మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## డోన్ అడ్డ నాదే పోటీలో ఉండేందుకు సిద్ధం

- **ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యాచరణ కార్యక్రమం**
- **భవిష్యత్తు కార్యాచరణ పై కార్యకర్తలతో అభిప్రాయాలు సేకరణ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి**



**డోన్, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**

ఇటీవల పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన అభ్యర్థుల తొలి జాబితాలో డోన్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ సుబ్బారెడ్డి కి కాకుండా కేంద్ర మాజీ మంత్రి కోట సూర్య ప్రకాష్ రెడ్డికి సీటు కేటాయించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే డోన్ పట్టణంలో నియోజకవర్గ టిడిపి



ఇంచార్జ్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "భవిష్యత్తు కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా డోన్ పట్టణంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి వారి స్వగృహం నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ మీదుగా టిడిపి ఆఫీస్ చేరుకోని భవిష్యత్తు కార్యాచరణ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యాచరణకు డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యాచరణ పై కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్.ఈ.రాఘవేంద్ర, నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ అలా మల్లిఖార్జున రెడ్డి, అడ్వకేట్ మధుసూదన్ గౌడ్, అడ్వకేట్ లక్ష్మిశెట్టి క్రిష్ణప్రసాద్, బేతంచేర్ల మండలం టిడిపి సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నాం చంద్రశేఖర్, టిడిపి నాయకులు పెద్దపూదేళ్ళ ప్రసాద్ రెడ్డి, టిడిపి నాయకులు వేంకటేశ్వర రెడ్డి, అంకిరెడ్డి, బేతంచేర్ల పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, ప్యాపిలి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ప్యాపిలి పట్టణ టిడిపి అధ్యక్షులు భూశెట్టి చిన్న సుంకయ్య, క్లస్టర్ ఇంచార్జ దానం మధు, బేతంచేర్ల టిడిపి కౌన్సిలర్ లు, తెలుగుయువత కమిటీ నాయకులు, అనుబంధ కమిటీ నాయకులు మరియు డోన్ నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి టిడిపి జనరల్ బాడీ మీటింగ్ మరియు శంఖారావం కిట్ల పంపిణి






**నంద్యాల, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి మరియు నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఎన్నికల శంఖాన్ని పూరిస్తూ అందరిలో చైతన్యాన్ని నింపడానికి నిర్వహించిన నియోజకవర్గస్థాయి టిడిపి జనరల్ బాడీ మీటింగ్ మరియు శంఖారావం కిట్ల పంపిణీ నంద్యాల టిడిపి ఆఫీసు నందు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికలలో ఎలా ముందుకు వెళ్లాలి ఎలా ఓటర్లకు చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఎలా తెలియజేయలో తెలిపారు. అలాగే క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, మరియు బూత్ కన్వీనర్ లు ప్రతి ఇంటికి వెళ్లి శంఖారావం కిట్లను ప్రతి ఇంటికి అందజేయాలని వారికి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టబోయే పథకాల గురించి తెలియజేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి క్లస్టర్లు, యూనిటీ ఇన్చార్జిలు , బూత్ కన్వీనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన ఎమ్మెల్యే వసంత

**అమరావతి, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

వైఎస్సార్సీపీకి గుడ్‌బై చెప్పేసిన మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ టీడీపీలో చేరారు. శనివారం ఉదయం టీడీపీ చీఫ్ చంద్రబాబు నాయుడు నివాసానికి చేరుకున్న వసంత కృష్ణ ప్రసాద్... అధినేత సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. కృష్ణప్రసాద్‌తో పాటు మైలవరానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు కూడా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీలో తనకు ఎలాంటి గౌరవం దక్కలేదన్నారు. చంద్రబాబు మళ్లీ సీఎం కావాలన్నదే తన కోరికన్నారు. ప్రజాగళం పేరుతో ఈ నెల 6 నుంచి చంద్రబాబు ఎన్నికల ప్రచార సభలు కాగా.. మైలవరం టీడీపీ టికెట్‌పై వసంత కృష్ణ ప్రసాద్ కీలక వ్యాఖ్యలు చేశారు.

## రెండు పోలియో చుక్కలతో అంగవైకల్యాన్ని అరికడదాం..

- **పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రులు భాధ్యత..**
- **జిల్లాలో 2.48 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు..**
- **వ్యాక్సినేషన్ కోసం 1,008 కేంద్రాలు ఏర్పాటు..**
- **జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు.**

**విజయవాడ, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

కేవలం 'రెండే రెండు పోలియో చుక్కలు'తో అంగవైకల్యాన్ని అరికట్టవచ్చని అప్పుడే పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదేళ్ళ వయస్సులోపు గల చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాల్సిన భాధ్యతతీ తల్లిదండ్రులపై ఉందని ఈనెల 3,4,5వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 2 లక్షల 48 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యాంగా పెట్టుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు.నెల 3,4,5వ తేదీలలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో చుక్కలు కార్యక్రమం సందర్భంగా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పల్స్ పోలియో చుక్కలు అవగాహన ర్యాలీని పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ పోలియో మహమారిని సమూలంగా రూపు మాపేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత 20 సంవత్సరాలు తీసుకున్న చర్యలు మంచి సతిఫలితాలను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం పోలియో కేసులు నమోదు కానప్పటికి చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం కోనసాగించి పోలియో బారిన పడకుండా రక్షించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 3 వ తేది ఆదివారం జిల్లాలో ఐదు సంవత్సరాల వయస్సులోపు గల 2 లక్షల 48 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్షం గా నిర్దారించడం జరిగిందన్నారు వీరికి 1,008 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 611 కేంద్రాలు, పట్టణ ప్రాంతాలలో 397 కేంద్రాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 35 కేంద్రాలతో పాటు మరో 71 మొబైల్ వాహనాల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేసేందుకు 4,244 మంది వ్యాక్సినేటర్సను నియమించడం జరిగిందన్నారు. ఇందు కోసం 3 లక్ష 11 వేల 460 పోలియో చుక్కల డోసులను సిద్దం చేసిన్నట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులు చిన్నారులకు పోలియో చుక్కలు మందు వేయించడంలో వ్యక్తిగత శ్రద్ధ తీసుకుని, పోలియో చుక్కల మందు ఇప్పించడం ద్వారా వారి బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంతో ఎదిగేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులకు క్రమం తప్పకుండా పోలియో చుక్కలు వేయించడం వలన గత ఐదుళ్ళలో ఒక పోలియో కేసు కూడా నమోదు కాలేదన్నారు. అయిన్నప్పటికి ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం మురికి వాడలపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరిగిందన్నారు. వైద్యులు, సూపర్ వైజర్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. నగరంలో సుమారు 1లక్ష 50 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ధారించడం జరిగిందని ఆయన తెలిపారు. తొలుత పోలియో బారిన పడి అంగవైకల్యాంతో బాలిక పడే ఇబ్బందులను కళ్ళకు కట్టినట్లు విజయవాడ విమ్స్ నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు ప్రదర్శించిన వీధి నాటిక ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు డా. జి. సమరం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. యం సుహాసిని, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. అమృత, టిబి కంట్రోల్ అధికారిణి డా. ఉషారాణి, డిప్యూటి డియంహెచ్‌వో డా. ఇందుమతి, జిల్లా మలేరియా అధికారి డా. మోతీబాబు, డిపియంవో డా. నవీన్, అప్నా అధ్యక్షులు డా. హనుమయ్య, ఐడిసిసి పిడి జి. ఉమాదేవి, చైల్డ్‌లైన్, నర్సింగ్ విద్యార్థులు, ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఏమ్ లు పాల్గొన్నారు.

## పండగవాతావరం తలపించేలా బైరెడ్డి సిధార్థరెడ్డి జన్మదిన వేడుకలు




**నంద్యాల/పగిడ్యాల, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**

పగిడ్యాల గ్రామం నందు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో జడ్పీటిసీ పుల్యాల దివ్య నాగిరెడ్డి మరియు మాజీ జడ్పీటిసీ పుల్యాల నాగిరెడ్డి, పల్లె సత్యనారాయణ రెడ్డి అధ్వర్యంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిధార్థరెడ్డి జన్మదినం సందర్భంగా పిత్రు, మాతృత్వ నామ అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. మరియు పగిడ్యాల వైఎస్సార్సీపీ నాయకులు, బిఎస్అర్ యుత్, కార్యకర్తల మద్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. యువతకు ఎంతో ఆదర్శమైన శాప్ చైర్మన్ బైరెడ్డి సిధార్థరెడ్డి నిండు మనసుతో నూరేండ్లు ఆశీర్వదించాలని దేవుడిని ప్రతేకపూజలతో ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ళ శేషన్న (సర్పంచ్), బాపిరెడ్డి, మదిలెట్టి రెడ్డి, దొంతుల వెంకటేశ్వర్లు, పాల బాస్కర్ రెడ్డి, యువరైతు, నారమ్మ గారి గోవిందు రెడ్డి, పెరుమాళ్ళ సుధాకర్ యువరైతు, వీర స్వామీ, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ





పానగల్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాటశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం జరుగుతుండడంతో కలెక్టర్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు.మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఒ లక్ష్మణ్ నాయక్, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

- వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి
- విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**

వనపర్తి జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శనివారం పానగల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షల నిర్వహణ తీరును,పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను పరిశీలించారు.పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పరీక్ష జరుగుతున్న తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.మొత్తం ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు,ఎంతమంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ వెంకటేష్ ని అడిగి ప్రశ్నించగా.. ఆయన స్పందిస్తూ 78 మంది విద్యార్థులకు గాను ఎవరూ గైర్హాజర్ కాలేదని చెప్పారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఆకస్మిక సందర్శన



## మొక్కు తీర్చుకున్న నాయకులను అభినందించిన ఎమ్మెల్యే

- విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని గుండెల్లో పెట్టి చూసుకుంటా
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**

తూడి మెఘారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే కాలినడకన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి దర్శనం చేసుకుంటామని మొక్కుకొని మొక్కు తీర్చుకున్న వనపర్తి మండలం చీమనగుంటపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు.ఫిబ్రవరి 23న చిమనగుంటపల్లి గ్రామం నుంచి 16 మంది బృందంగా పాదయాత్రగా బయలుదేరి 29వ తేదీన స్వామివారి దర్శనం చేసుకుని తిరిగి వచ్చిన వారిని శనివారం ఎమ్మెల్యే అభినందించారు. తన విజయం కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని గుండెల్లో పెట్టి చూసుకుంటారని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే సన్మానించిన వారిలో గ్రామ నాయకులు నరేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,బుచ్చారెడ్డి,భాస్కరరావు,బాబురావు, సోమ్లా నాయక్,దూదేష్ నాయక్,అబ్రహం, భాను ప్రకాశ్ రెడ్డి,బాబ్జి రెడ్డి,సుధాకర్ రెడ్డి, బాలస్వామి సుఖేందర్ రెడ్డి ఉన్నారు.

## ఇండియా మజ్లీస్ ఎత్తేహాదుల్ ముస్లిమీన్ 66వ ఆవిర్భా దినోత్సవం

- ఎంఐఎం పార్టీ మైనారిటీ లకే కాకుండా బీసీ ఎస్సి ఎస్టీల సమస్యలకై పోరాడుతుంది
- ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎండి ఆఫ్రోజ్

**వనపర్తి, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**



వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ఆల్ ఇండియా మజ్లీస్ ఎత్తేహాదుల్ ముస్లిమీన్ 66వ ఆవిర్భా దినోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎండి ఆఫ్రోజ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అయన మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ మైనారిటీ లకే కాకుండా బీసీ ఎస్సి ఎస్టీల మైనారిటీ సమస్యలకై పోరాడుతాం,ఎంపి అసదుద్దీన్ ఓవైసీ నిరంతరం సమాజ అభివృతికి కృషి అని పేర్కొన్నారు. మజ్లీస్ పార్టీ కులమత అతీతంగా అన్ని వర్గాల వారికి న్యాయం జరిగేలా చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్,ఉప అధ్యక్షుడు జకీర్,జాయింట్ సెక్రటరీ మస్తాన్, అమెర్, సమీర్,ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## లోడి స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో కాలువల పూడికతీత




**చెన్నారావుపేట, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**

చెన్నారావుపేట మండలంలో అన్నదాతలకు కష్టాలని తీర్చడానికి ఏస్ అర్ ఏస్ పి... కాలువలను శుభ్ర పరిచారు. మాజీ సర్పంచ్ శారద గణేష్ అధ్వర్యంలో యువ నాయకుడు బానోత్ విక్రమ్ ప్రారంభించారు. లొడి సాంఘిక స్వచ్ఛంద సేవా వారి అధ్వర్యంలో చేపట్టిన పూడికతీత పనులను ప్రారంభించిన అనంతరము గ్రామ వాసులు మాట్లాడుతూ గ్రామాల్లో, చెరువులు, కట్టలకు , రైతులకు పంట పొలాలకు సాగు నీరు అందించే కాలువలను , శుభ్ర పరిచి పంట పొలాలకు నీరు అందించడం జరుగుతుంది అని అన్నారు. ఇప్పటికీ పలు గ్రామాల్లో చెరువులు, కాలువలు,శుభ్రపరచడం జరుగుతుంది ఆని అన్నారు. స్వచ్ఛంద సంస్థ వారు రైతులకు సహకారం అందించడం ఎంతో శుభదాయకం అని అన్నదాతలకు ఆదుకోవడం లో లోడీ సంస్థ వారు ఓ దేవుడు రూపంలో అన్నదాతలను ఆదుకుంటున్నారు ఆని 16 చింతల్ గ్రామ పంచాయతీ గ్రామస్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మ నాయక్, బానోత్ చందు నాయక్ తది తరులు పాల్గోన్నారు.

# వేయిస్తంభాల గుడిలో శివరాత్రి వేడుకలు

## అధికారుల సమీక్షించిన అదనపు కలెక్టర్



**హనుమకొండ, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

హనుమకొండ లోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయం, మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాల్లో ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ, మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు , సాంస్కృతిక శాఖ, విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, కుడా, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులతో ఏర్పాట్ల విషయమై అదనపు కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ మహాశివరాత్రి ని పురస్కరించుకొని లక్షలాది మంది భక్తులు ఆలయానికి దర్శనం కోసం వస్తారు కనుక అందుకు అనుగుణంగా ఆలయంలో ఏర్పాట్లను చేయాలన్నారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా పటిష్టమైన భారీకేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రహదారిలో ట్రాఫిక్ ను మళ్ళించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు తాగునీటిని అందించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రధానంగా క్యూలైన్లు, లడ్డు ప్రసాదం, తాగునీరు, పార్కింగ్, పారిశుద్ధ్య నిర్వహణ పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలని, ఆలయాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం బస్సులనే ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. అధికారులు పకడ్బందీ ప్రణాళికతో భక్తి భావంతో విధులు నిర్వర్తించి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగరాలే, డిఆర్ఓ వై.వి గణెశిష్, వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ అర్చకులు అభిలాష్, విష్ణు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తొలి దశ తెలంగాణ ఉద్యమకారుల అందరిని గుర్తించండి-న్యాయస్థానం ఆదేశాలు

**నెక్కొండ, మార్చి 02 (పీపుల్స్ మోటివేషన్):**



స్వరాష్ట్ర తెలంగాణ కోసం 1969 తొలి దేశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని జైలుకి వెళ్లి ఆరోగ్యాలను ఆస్తులను కోల్పోయిన ఆనాటి ఉద్యమకాలను గుర్తించాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతర ప్రభుత్వం పోలీస్, తదితర శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చింది అయితే వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట తాలూకా పరిధిలో పోలీసులు వారి రికార్డులను పరిశీలించి నియోజకవర్గంలోని తొలి దశ ఉద్య మంలో పాల్గొన్న పోలీసు రికార్డుల్లో ఉన్న పేర్లను ప్రభుత్వానికి పంపించింది. అయితే గత ప్రభుత్వం వివక్షతతో తొలిదశ ఉద్యమకారులను ప్రస్తుతం వారు ప్రభుత్వ ఉద్యోగులు అయి ఉంటే వారికి ఇంక్రిమెంట్లు తదితర సహాయ సహకార అందించారు. ఉద్యోగం లేని వారిని నిర్లక్ష్యం చేసి గాలికి వదిలేసారు. వారికి ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు ఆర్థికంగా పెన్షన్లు ఏవి సమకూర్చలేదు. దీంతో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలోని 12 మంది ఆనాటి తొలిదశ ఉద్యమకారులు న్యాయస్థానాన్ని ఆచరించారు.27712/2018, నంబర్తో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.న్యాయస్థానం ప్రస్తుత ప్రభుత్వానికి, కలెక్టర్, ఎస్పీ ,ఆర్డీవో ,లాంటి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.1969 ఆనాటి తెలంగాణ ఉద్యమ కారులను గత ప్రభుత్వం గుర్తించి అందరికీ సమన్యాయం చేయలేదని కోటును ఆశ్రయించారని ప్రస్తుతం వారి కుటుంబ పరిస్థితి పలు అంశాలను విచారణ చేయాలని ఆదేశించారు. దీంతో చంద్రుగొండ గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మీనారాయణ, బట్టు లక్ష్మయ్య ,పున్నం మణెమ్మ, రోండ్ల అనంతరెడ్డి , మధుసూదన్ రెడ్డి, రోండ్ల మధుసూదన్ రెడ్డి, పున్నం పరీక్షణ్ రెడ్డి, సిహెచ్ మురళీధర్, తిప్పని లక్ష్మి, రాళ్ల బండి సమ్మయ్య, వంగపల్లి సర్వేశం, తదితరులు నెక్కొండ తాసిల్దార్ వేముల రాజ్ కుమార్ కు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. తాము ఆనాడు పోలీసులతో దెబ్బతిని జైలుకు వెళ్లి వచ్చామని ప్రస్తుత పోలీసులు ప్రభుత్వం నాటి కేసులను రికార్డులను పరిశీలించాలని గత ప్రభుత్వం కొందరికి సహకరించి మమ్మల్ని గాలికి వదిలేయడం సమంజసం కాదని అందుకే మేము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని న్యాయస్థానం మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి మాకు ప్రభుత్వం నుండి పెన్షన్ లు కేంద్ర ప్రభుత్వం స్వతంత్ర సమరయోధులకు ఇస్తున్న మాదిరిగా స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న మాకు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పత్రిక ముఖంగా కోరారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation



# అభివృద్ధి చెందుతున్న భారత్‌కు మోడీ గ్యారెంటీ





- మేనిఫెస్టో రూపకల్పన కోసం ప్రజాభిప్రాయం
- పోస్టర్‌ను ఆవిష్కరించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

అభివృద్ధి చెందుతున్న భారతావనికి మోదీ గ్యారంటీ.. మరోసారి మన మోదీ సర్కార్ పోస్టర్ ను బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. వచ్చే ఎన్నికల కోసం రూపొందించే మేనిఫెస్టో కోసం ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తాం అని కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల ఆలోచనల మేరకు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంలో భాగంగా అభిప్రాయ సేకరణ కోసం రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప పత్రంను ఆవిష్కరించారు. బీజేపీ జాతీయ మహాసభల సందర్భంగా వచ్చే 5 సంవత్సరాలకుగానూ ఒక ఎజెండాను రూపొందించాలని నిర్ణయించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ స్వతంత్రంగా 370 సీట్లు, మిత్రపక్షాలతో కలిసి ఎన్డీయేకు 400 సీట్లను చేరుకోవడమే లక్ష్యం అని కిషన్ రెడ్డి అన్నారు . విజయ సంకల్ప యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా మంచి స్పందన వస్తోందని, తెలంగాణలో మెజారిటీ సీట్లు సాధించి కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని ఆశిస్తున్నారు. బీజేపీ జెండాను చూడగానే ప్రజలే స్వచ్ఛందంగా.. 'ఇదే మన మోదీ గ్యారంటీ' అని చెబుతున్నారని పేర్కొన్నారు. విజయసంకల్ప యాత్ర 5 విభాగాలుగా కొనసాగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. కొమురంభీమ్ క్లస్టర్, శ్రీ రాజరాజేశ్వర క్లస్టర్, భాగ్యలక్ష్మి క్లస్టర్, కాకతీయ– భద్రకాళి క్లస్టర్, కృష్ణమ్మ క్లస్టర్ల వారీగా రాష్ట్రవ్యాప్తంగా విజయసంకల్ప యాత్రలు జరుగుతున్నాయి. బీజేపీ యాత్రలలో జాతీయ నేతలు, కేంద్రమంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, అనేక మంది నాయకులు యాత్రలో పాల్గొన్నారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, విప్లవాత్మక నిర్ణయాలు, సాధించిన ప్రగతిని ప్రజల ముందు వివరిస్తున్నాం.. రెట్టింపు ఉత్సాహంతో యాత్రను నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా, అన్ని వర్గాల ప్రజలు ఆశించినట్లుగా 2047లో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా, విశ్వగురు స్థానంలో నిలిపేలా కృషిచేయాలన్నారు. అవినీతి రహిత ప్రభుత్వం, నిస్వార్థంగా సేవ చేసే నాయకత్వం, అన్ని రంగాల్లో విద్య, వైద్యం సౌకర్యాలను మెరుగుపర్చి, ఉపాధి అందరికీ అందుబాటులో ఉండాలన్నారు. విద్య, ఉపాధి, పెట్టుబడుల కోసం ప్రపంచంలో భారతదేశం మార్క్ గా నిలవాలన్నారు. కిషన్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ.. 'ప్రధాని నరేంద్ర మోదీ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' నినాదాన్ని కార్యరూపంలో చూపిస్తున్నారు. మా పార్టీ ఎన్నికల ప్రణాళిక (మేనిఫెస్టో – సంకల్ప్ పత్ర కోసం ప్రజాభిప్రాయ సేకరణ కోసం కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించాం. భిన్న రంగాల ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేలా 'వికసిత్ భారత్ మోదీ కీ గ్యారంటీ' అనే పేరుతో ప్రజాభిప్రాయ సేకరణకు కార్యక్రమాన్ని రూపొందించాం.ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నేరుగా ప్రజలతో, గ్రూపుల సమావేశాలు, ఇంటింటికీ వెళ్లడం, వివిధ ప్రోగ్రామ్ సెల్స్, పార్టీ నిర్వహించే వివిధ కార్యక్రమాలు, డిజిటల్ మాధ్యమం, నమో యాప్, మిస్ కాల్ నెంబరు, సోషల్ మీడియా (వాట్సాప్) ద్వారా.. ప్రచార, ప్రసార మాధ్యమాల ద్వారా అభిప్రాయ సేకరణ చేస్తాం. పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో మార్చి 15 వరకు జరిగే ఈ కార్యక్రమం చేపడతాం. ఆయా వర్గాల అభిప్రాయాలను ఢిల్లీలోని ఎలక్షన్ మేనిఫెస్టో కమిటీకి చేరవేస్తామని' చెప్పారు. ఇదిలావుంటే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పాటు తెలంగాణలో పర్యటించనున్నారు. ఈనెల 4, 5 తేదీలో ప్రధాని పర్యటన సాగనుంది. ప్రధాని పర్యటనపై తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్‌రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని పర్యటనకు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలుంటాయని తెలిపారు. ప్రధాని రాష్ట్రానికొస్తే.. గవర్నర్, సీఎం, అధికారులు స్వాగతం పలకటం సంప్రదాయమని.. అయితే ఈ సంప్రదాయాన్ని మాజీ సీఎం కేసీఆర్ తుంగలో తొక్కారని మండిపడ్డారు. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రధానికి స్వాగతం పలకాలని కోరుకుంటున్నానని... వస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. 4న రాష్ట్రానికి పీఎం మోదీ వస్తున్నారని తెలిపారు. 4న ఆదిలాబాద్‌లో 6వేల 600కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి.. బహిరంగ సభలో పాల్గొంటారని చెప్పారు. 5న సంగారెడ్డిలో 9వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు.. బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారన్నారు. మేడిగడ్డకు అందరి కంటే ముందు తామే వెళ్లామని... మేడిగడ్డపై డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన రిపోర్ట్ సరైనదే అని చెప్పుకొచ్చారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్‌ను పొలిటికల్ రిపోర్ట్ అంటూ బీఆర్ఎస్ చేసిన కామెంట్స్‌ను కిషన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.



# ప్రజల హృదయాల్లో శ్రీపాదరావుది చిరస్థానం

- ఆయన సేవలు ఎప్పటికీ మరచిపోలేనిది
- జయంతి సభలో వక్తల నివాళి

**హనుమకొండ, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నో పదవి బాధ్యతలు నిర్వర్తించి ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాలను అందించిన మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు ఎప్పటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులతో కలిసి డాక్టర్ బండా ప్రకాష్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించడంతో పాటు ప్రజలకు అనేక సేవలను అందించారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్ గా పనిచేయడం గొప్ప విషయమని, శాసనసభను నడిపించడంలో స్పీకర్ గా శ్రీపాదరావు హుందాగా వ్యవహరించారని పేర్కొన్నారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు మానవతా విలువలో ఉన్న గొప్ప వ్యక్తి అని అన్నారు. గొప్ప వ్యక్తిగా చరిత్రలో నిలిచారని, ఆయన అందించిన సేవలను స్మరించుకోవడం సముచితమన్నారు. శ్రీపాద రావు కు ఉమ్మడి వరంగల్ జిల్లాతో అనుబంధం ఉందని, గతంలో తనకు కూడా వారితో కలిసి కొన్నిసార్లు పని చేసే అవకాశం కలిగిందన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దుద్దిళ్ల శ్రీపాదరావు సర్పంచిగా రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి, ఎన్నో పదవి బాధ్యతలను చేపట్టి ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు. రాజకీయ విలువలను కాపాడిన గొప్ప వ్యక్తి శ్రీపాదరావు అని పేర్కొన్నారు. ఆయన తనయుడైన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిత్యం ప్రజలలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రజలకు గుర్తుండిపోయేలా శ్రీపాదరావు సేవలు చేశారని అన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, స్పీకర్ గా శ్రీపాదరావు ఆదర్శంగా నిలిచారని ఉన్నారు. ఆయన అందించిన సేవలు ఆదర్శనీయంగా నిలిచాయన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కళాకారులు శ్రీపాదరావు అందించిన సేవలను గుర్తు చేస్తూ పాటలు పాడి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగారలే, డిఆర్ఓ వై.వి. గణెలిష్, డిఆర్డిఓ నాగ పద్మజ, జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డీఎస్ఓ వసంతలక్ష్మి, అగ్రికల్చర్ జేడి రవీందర్ సింగ్, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, ఇతర ఉన్నతాధి కారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీపాదరావు సేవలు మరువలేనివి: స్పీకర్

**హైదరాబాద్, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

అసెంబ్లీ సమావేశాలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో దివంగత స్పీకర్ శ్రీపాద రావు జయంతి వేడుకల్లో స్పీకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ళలో శాసనసభ సరిగా నిర్వహించలేదన్నారు. ప్రజలకు శాసనసభలో ఏం అవుతుందో కూడా తెలియకపోయేదని అన్నారు. గత ప్రభుత్వం ప్రతిపక్షాలను మాట్లాడనివ్వలేదని విమర్శించారు. కొత్త ప్రభుత్వంలో శాసనసభలో డిబేట్ జరుగుతోందన్నారు. శాసనసభ డిబేట్లను కోట్లాది మంది చూస్తున్నారన్నారు. చిన్న పిల్లలు కూడా శాసనసభలో జరుగుతున్న సమావేశాలపై చర్చించుకుంటున్నారని స్పీకర్ గడ్డం ప్రసాద్ పేర్కొన్నారు. శ్రీపాదరావు గురించి మాట్లాడుతూ... శ్రీపాదరావు అసెంబ్లీలో ఉన్న సమయంలో తాను లేనందుకు బాధగా ఉంటుందన్నారు. శాసనసభ ఉన్నంత వరకు శ్రీపాద రావుని స్మరించుకుంటూనే ఉందామని స్పీకర్ చెప్పుకొచ్చారు.

## మల్లారెడ్డికి అధికారుల షాక్

**హైదరాబాద్, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డికి షాక్ తగిలింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో హెచ్ఎండీఏ లేఔట్ లో మల్లారెడ్డి వేసిన రోడ్డును అధికారులు తొలగించారు. 2,500 గజాల భూమిని ఆక్రమించి ఈ రోడ్డును నిర్మించారు. తన కాలేజీ కోసం మల్లారెడ్డి ఈ రోడ్డును నిర్మించుకున్నారు. అయితే, ఈ వ్యవహారంపై గతంలో ఎంపీగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి, రేవంత్ సీఎం అయిన తర్వాత ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో హెచ్ఎండీఏ లేఔట్ లో మల్లారెడ్డి వేసిన రోడ్డును ఈరోజు అధికారులు తొలగించారు.

## వెలిగొండ టన్నెల్‌కు 6న సిఎం జగన్ ప్రారంభం

**ఒంగోలు, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్టును ఆరవ తేదీన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ప్రాజెక్టు రెండో టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి కాకముందు ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. ఇంకా ఆరు కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. అయితే అధికారులు మాత్రం నీళ్లు వదలొచ్చిన చెబుతున్నారు. వెలిగొండకు నీళ్లివ్వాలంటే శ్రీశైలంలో 840 అడుగులకు పైగా నీళ్లు ఉండాలి..ప్రస్తుతం శ్రీశైలంలో 820 అడుగులు ఉన్నాయి. సిఎం పర్యటన నేపథ్యంలో వెలిగొండ టన్నెల్‌తో పాటు పైలాన్ ప్రాంతాన్ని పోలీసు అధికారులతో కలిసి ఎస్పి నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.

# మాస్ కాపీయింగ్‌కు సహకారం

- ఇద్దరు లెక్చరర్లతోపాటు ఎగ్జామ్ సెంటర్ అధికారుల సస్పెన్షన్

**కామారెడ్డి, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

కామారెడ్డి జిల్లా సదాశివ్‌నగర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఎగ్జామ్స్ సందర్భంగా మాస్ కాపీయింగ్‌కు సహకరించారని ఇద్దరు లెక్చరర్లతో పాటు, ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ లను సస్పెండ్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం సదాశివ్‌నగర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షల సందర్భంగా సెంటర్ బయట బ్యాగుతో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులకు కనిపించాడు. వారిని చూసిన వెంటనే బ్యాగ్ వదిలి పారిపోబోగా పట్టుకున్నారు. అతడిని పట్టుకుని ఎంక్వైరీ చేయగా తన పేరు ఎండీ ఇష్రత్‌అని కాలేజీలో హిందీ లెక్చరర్‌నని చెప్పాడు. బ్యాగులో చెక్‌చేయగా హిందీ ఎగ్జామ్‌కు సంబంధించిన చిట్టీలు కనిపించాయి. చిట్టీలను సెంటర్‌లో ఉన్న లెక్చరర్‌రంజిత్‌కు ఇచ్చేందుకు వచ్చానని చెప్పాడు. దీంతో లెక్చరర్లు ఇశ్రత్, రంజిత్‌పై మాల్‌ప్రాక్టీస్ కింద కేసు నమోదు చేశారు. దీంతో స్పందించిన ఇంటర్?బోర్డు లెక్చరర్లు ఇశ్రత్, బి.రంజిత్?తో పాటు ఎగ్జామినేషన్?సెంటర్‌చీఫ్‌సూపరింటెండెంట్÷–ప్రతాప్‌లింగం, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ రాజాగౌడ్‌లను సస్పెండ్ చేశారు. సెంటర్‌లో కాపీయింగ్ జరగలేదని ఇంటర్మీడియట్ కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో మరో నలుగురు ఇంటర్ విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. శుక్రవారం ఫస్టియర్ స్టూడెంట్లకు ఇంగ్లిష్ ఎగ్జామ్ జరిగగా..కరీంనగర్ లో ముగ్గురు, నిజామాబాద్ లో ఒక స్టూడెంట్ డిబార్ అయ్యారు. వారిపై అధికారులు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు చేశారు. స్టేట్ అబ్జర్వర్లు ఆదిలాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, వనపర్తి, మేడ్చల్ జిల్లాల్లోని పలు సెంటర్లను తనిఖీ చేశారు. ఇంగ్లిష్ ఎగ్జామ్ కు 5,00,936 మంది అటెండ్ కావాల్సి ఉండగా, 4,80,542 మంది హాజరయ్యారు. మరో 20,394 మంది గైర్హాజరయ్యారు.

# రాజకీయాల నుంచి తప్పించండి

- నడ్డాకు లేఖ రాసిన బిజెపి ఎంపి గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ, మార్చి2(పీపుల్స్ మోటివేషన్) :**

రాజకీయాలంటే గంభీర్ విముక్తత ప్రదర్శించారు. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయబోనని నిర్ణయించారు. తనకీ రాజకీయాలు వద్దంటూ బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాకు లేఖ రాశారు. క్రికెట్ కు గుడ్ బై చెప్పిన తర్వాత పాపులర్ క్రికెటర్.. గౌతమ్ గంభీర్.. రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు.. వస్తూ రాగానే బీజేపీలో జాయిన్ అయ్యారు.. ఆ వెంటనే దేశ రాజధాని ఈస్ట్ ఢిల్లీ లోక్ సభ నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఊహించని విధంగా అద్భుత విజయంతో ఎంపీ అయ్యారు.. ఐదేళ్లు గడిచిపోయాయి.. మళ్లీ ఎన్నికలు వచ్చాయి.. ఈసారి మాత్రం.. వామ్మో రాజకీయాలు.. వామ్మో పాలిటిక్స్.. మీకో దండం.. మీ రాజకీయాలకు దండం అంటూ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడికి లేఖ రాశారు. మళ్లీ ఎంపీగా పోటీ చేయటం అనే మాటే లేదని.. అసలు రాజకీయాలకే గుడ్ బై చెబుతున్నట్లు సంచలన ప్రకటన చేశారు.. గౌతమ్ గంభీర్ పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. తనను రాజకీయ విధుల నుంచి తప్పించాలని శనివారం భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాను అభ్యర్థించారు. దాంతో ఆయన క్రియాశీల రాజకీయాలకు దూరం కానున్నారని తెలుస్తోంది. క్రికెట్‌కు సంబంధించిన బాధ్యతల నిమిత్తం.. నన్ను రాజకీయ విధుల నుంచి తప్పించమని భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాను అభ్యర్థించాను. ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. జై హింద్‘ అంటూ ఆయన సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గంభీర్ 2019లో భాజపాలో చేరారు. తూర్పు దిల్లీ నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలిచిన ఆయన.. స్థానికంగా కీలకంగా వ్యవహరించారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కకపోవచ్చనే వార్తల నేపథ్యంలో ఆయన ఈ పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు పీఎం మోదీ సారథ్యంలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) రెండురోజుల క్రితం సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. ఏ క్షణమైనా ఆ జాబితా విడుదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాతో సహా సుమారు వంద మందికి పైగా అభ్యర్థులతో ఆ లిస్ట్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. త్వరలో జరగబోయే ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు మెంటార్‌గా వ్యవహరించనున్న సంగతి తెలిసిందే. రాబోయే ఐపిఎల్ 2024 సీజన్‌లో.. కోల్‌కతా నైట్‌రైడర్స్ మెంటార్‌గా తన పదవీకాలాన్ని ప్రారంభించనుండడంతో.. రాజకీయ బాధ్యతల నుండి తనను తప్పించాలని గౌతమ్ గంభీర్ బీజేపీ చీఫ్ జేపీ నడ్డాను కోరారు. ఈ మేరకు గంభీర్, జేపీ నడ్డాను ట్యాగ్ చేస్తూ.. ' రాజకీయ బాధ్యతల నుండి నన్ను తప్పించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కోరాను. రాబోయే క్రికెట్ కమిట్‌మెంట్‌లపై నేను దృష్టి సారించేందుకు రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా. ప్రజలకు సేవ చేసే అవకాశం నాకు కల్పించినందుకు ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు హృదయపూర్వక ధన్యవాదాలు' అని ఎక్స్ లో పోస్ట్ చేశారు. కెకెఆర్ మెంటర్ గా గంభీర్ తిరిగి వస్తున్నాడని.. ప్రధాన కోచ్ చంద్రకాంత్ పండిట్‌తో కలిసి పని చేయనున్నట్లు ఐఐఖీ ఫ్రాంచైజీ వెల్లడించింది. కాగా, 2011 నుంచి 2017 వరకు గౌతమ్ గంభీర్ కోల్ కతా జట్టుకు కెప్టెన్‌గా ఉన్న సంగతి తెలిసిందే. గంభీర్ సారథ్యంలో కెకెఆర్.. 2012, 2014లో ఐపిఎల్ టైటిల్స్ సాధించింది. 2022, 2023 సీజన్లలో లక్నో సూపర్ జెయింట్స్‌కు మెంటార్‌గా గంభీర్ పనిచేశాడు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# భర్త విఘ్నేష్‌ను అన్‌ఫాలో చేసిన నయనతార


దక్షిణాదిన అగ్రనటీమణుల్లో వెలుగొందుతున్న నయనతార సామాజిక మాధ్యమాల్లో ఈమధ్యనే ఆరంగేట్రం చేశారు. ఆమె తన కవల పిల్లల ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్ లో మొదటి పోస్టుగా పెట్టి జాయిన్ అయ్యారు. ఆ తరువాత ఆమెకి వందల, వేల, లక్షల మంది అభిమానులు ఫాలో అవటం మొదలెట్టారు. ఈరోజు ఆమెకి ఇన్‌స్టాగ్రామ్ లో 78 లక్షల మంది ఫాలోవర్స్ (7.8 మిలియన్) వున్నారు. ఇప్పుడు నయనతార వార్తల్లో వున్నారు. ఎందుకంటే ఆమె తన భర్త విఘ్నేష్ శివన్ ని ఇన్‌స్టాగ్రామ్ లో అన్ ఫాలో చేశారు. ఎందుకు అలా చేశారో ఎవరికీ తెలియదు కానీ నయనతార అభిమానులు మాత్రం ఈ విషయంపై రకరకాలుగా చర్చించు కుంటున్నారు. అదేదో పొరపాటున ఆలా అయింది అని అదేమంత పెద్ద విషయం కాదని ఇలా అనుకుంటున్నారు. కొందరైతే సాంకేతిక కారణాలు ఉండొచ్చు అని కూడా అంటున్నారు. ఇలా ఎవరికీ వారు అనుకుంటున్నా, నయనతార ఇన్‌స్టాగ్రామ్ లో మాత్రం ఆమె తన భర్తని ఫాలో అవుతున్నట్టు మళ్ళీ చూపిస్తోంది. ఏదైనా సాంకేంతిక లోపం వలన కొన్ని గంటలపాటు అన్ ఫాలో అయినట్టు కనిపించక పోవచ్చు అని కూడా అంటున్నారు. పని పరంగా చూస్తే నయనతార ఈమధ్యనే షారుఖ్ ఖాన్ తో నటించిన హిందీ సినిమా 'జవాన్' చాలా పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు 'టెస్ట్' అనే సినిమాలో నటిస్తున్నారు, ఇందులో మాధవన్, సిద్దార్థ్, మీరా జాస్మిన్ ఇతర పాత్రల్లో కనిపిస్తున్నారు. శశికాంత్ ఈ సినిమాకి దర్శకుడు.

# బుల్లితెర నటుడు పవిత్రనాథ్ కన్నుమూత

బుల్లితెర మీద అత్యంత ప్రజాదరణ పొందిన సీరియల్ లలో 'మొగిలిరేకులు' సీరియల్ లో 'దయ' పాత్రలో నటించిన, అందరికీ సుపరిచుడు అయిన పవిత్రనాథ్ కన్నుమూశారు. ఈ విషయాన్ని సహచర నటుడు ఇంద్రనీల్ భార్య మేఘన తన సామాజిక మాధ్యమం ద్వారా చెప్పడంతో అందరికీ తెలిసింది. 'ఈ వార్త నిజం కాకూడదు అని అనిపిస్తే ఎంతో బాగుండేది అనిపిస్తుంది. నువ్వు ఎంతో ముఖ్యమైన వ్యక్తివి మాకు, నువ్వు ఇలా మమ్మల్ని వదిలి వెళ్ళిపోవటం చాలా బాధగా వుంది. నీకు కనీసం వీడ్కోలు కూడా చెప్పలేకపోయాం,' అని పెట్టారు. ఇంద్రనీల్ భార్య తన సామాజిక మాధ్యమంలో పవిత్రనాథ్ గురించి పోస్ట్ పెట్టారు కానీ, పవిత్ర నాథ్ ఎలా మరణించింది, ఏమైంది అనే విషయాలు మాత్రం బయటకి రాలేదు అని తెలుస్తోంది. 'మొగిలి రేకులు' సీరియల్ తో పాటు ఇంకో సీరియల్ 'చక్రవాకం' లో కూడా పవిత్రనాథ్ నటించాడు. ఈ రెండు సీరియల్స్ అత్యంత ప్రజాదరణ పొందిన సీరియల్స్. ఇందులో ఆ నటులు నిజమైన పేర్లు కాకుండా, సీరియల్స్ లోని పాత్రల పేర్లే ప్రేక్షకులకి ఎక్కువ గుర్తుండిపోయాయి అని చెపుతూ వుంటారు.



# ఒకేకారులో ఎయిర్‌పోర్టులో దర్శనమిచ్చిన రామ్...చరణ్



చరణ్ గురించి తారక్, తారక్ గురించి చరణ్.. ఎన్నో విషయాలు షేర్ చేసుకుంటారు.. ఇప్పుడు మళ్లీ వారిద్దరూ ఒకే కారులో కనిపించి.. అందరినీ ఆశ్చర్యపరిచారు.తారక్, చరణ్ ఇద్దరూ వారి ఫ్యామిలీలతో కలిసి వేరు వేరు ఫంక్షన్స్‌కి హాజరయ్యే నిమిత్తం.. ఇద్దరూ కలిసి ఒకే కారులో ఎయిర్‌పోర్ట్‌కి రావడం విశేషంగా మారింది. రామ్ చరణ్, ఉపాసన దంపతులు ముకేశ్ అంబానీ తనయుడు వివాహానికి హాజరయ్యే నిమిత్తం ముంబై.. తారక్, లక్ష్మీ ప్రణతి దంపతులు బెంగళూర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు పయనమయ్యారు. ప్రస్తుతం వారు గమ్యస్థలాలకు చేరుకున్న వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. అయితే ఆ ఈవెంట్స్ వెళ్లే నిమిత్తం.. చరణ్, తారక్ ఇద్దరూ ఒకే కారులో నుంచి దిగి ఎయిర్ పోర్ట్‌కు వెళుతున్న వీడియో ప్రస్తుతం బాగా వైరల్ అవుతోంది. ఈ వీడియో చూసిన వారంతా.. మరోసారి ఇద్దరూ వారి మధ్య ఉన్న బాండింగ్‌ని తెలియజేశారంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా అనంతరం 'ఉప్పెన' దర్శకుడు బుచ్చిబాబు సానా తో ఓ సినిమా కమిటయ్యారు. తారక్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో 'దేవర' అనే సినిమా, బాలీవుడ్‌లో 'వార్ 2' సినిమాలు చేస్తున్నారు. ప్రశాంత్ నీల్‌తో ఓ సినిమా కమిటై ఉన్నారు.

# త్వరలోనే జై హనుమాన్ ఫస్ట్‌లుక్

త్వరలోనే 'జై హనుమాన్' ఫస్ట్‌లుక్ విడుదల చేయబోతున్నట్లు దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. సంక్రాంతి కానుకగా వచ్చిన 'హనుమాన్' మూవీ 150 థియేటర్‌లలో 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర బృందం 'హిస్టారికల్ 50 డేస్' కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిత్ర పరిశ్రమలో ఓ సినిమాకు సంబంధించి 50 రోజుల కార్యక్రమం జరిగి చాలా రోజులైంది. ఇన్నేళ్ల తర్వాత 'హనుమాన్'కు జరగడం సంతోషంగా ఉంది. ఒక సినిమా విజయం చాలా మంది జీవితాలను మారుస్తుంది. 'హనుమాన్' మా మొత్తం టీమ్‌కు పేరు తెచ్చింది. ఒకప్పుడు ఇలాంటి కార్యక్రమాలను సినిమా ప్రమోషన్స్ కోసం చేసేవాళ్లు. తమ మూవీ వారం రోజులు ఆడి, పెట్టిన డబ్బులు వస్తే చాలులే అనుకుంటున్న ఈ రోజుల్లో 50 రోజుల ఫంక్షన్ చేయడం చాలా మంది నిర్మాతల్లో నమ్మకాన్ని తీసుకొస్తుంది. ఎంతో మంది స్ఫూర్తి పొందుతారు. నా మొదటి సినిమా 'అ!' మంచి విజయాన్ని అందుకుని, విమర్శకులను సైతం మెప్పించింది. ఆ సమయంలో ఇలాంటి వేడుక చేయలేకపోయాం. ఆ మూవీ కమర్షియల్‌గా హిట్ కాలేదని చాలా మంది అనుకున్నారు. 'హనుమాన్' రీమాస్టర్ వెర్షన్ తీసుకొస్తున్నాం. అది ఇంకా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. ప్రశాంత్ సినిమాటిక్ యూనివర్స్‌కి ఈ మూవీ మంచి పునాది వేసింది. మీరిచ్చిన ప్రోత్సాహంతో క్వాలిటీ సినిమాలు చేస్తాం. సినిమా విడుదలైన దగ్గరి నుంచి మేము అస్సలు పార్టీ చేసుకోలేదు. అంతర్జాతీయంగానూ ఈ మూవీని ఎలా తీసుకువెళ్లాలా? అని ప్రయత్నాలు చేశాం. స్పెయిన్, జపాన్, చైనా డిస్ట్రిబ్యూటర్స్‌తో మాట్లాడాం. వాళ్లకూ ఈ మూవీ నచ్చింది. త్వరలోనే విడుదల చేస్తున్నాం. ప్రపంచదేశాల్లో తెలుగు మూవీ గొప్పతనాన్ని 'హనుమాన్' చాటబోతోంది"జై హనుమాన్'కు సంబంధించిన పని మొదలైంది. త్వరలోనే ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తాం. ఇందులో హనుమంతుడే హీరో. 'హనుమాన్' క్లైమాక్స్ ఏవిధంగానైతే విపరీతంగా నచ్చిందో కొత్త మూవీ రెండున్నర గంటల పాటు అదే థ్రిల్, జోష్‌తో ఉంటుంది. కచ్చితంగా మీరు గర్వపడేలా సినిమా తీస్తా. మీరు అందించిన విజయాన్ని బాధ్యతగా తీసుకుని, 'జై హనుమాన్' తీర్చిదిద్దుతా' అని ప్రశాంత్ వర్మ అన్నారు.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com